Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 07.02.2025 (Telugu)

# ఖైబర్ యుద్ధ నేపథ్యంలో హజ్రత్ మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన.

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యాదహుల్లాహ తాలా బినస్ రిహిల్ అజీజ్ 14.2.2025 వ తేదీన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ ఇంగ్లాండ్ లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ـ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ الرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

తశహుద్, తఅవుజ్, అల్ ఫాతిహా అధ్యాయం పఠించిన తర్వాత హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యాదహుల్లాహ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

ఖైబర్ యుద్ధ ప్రస్తావన జరుగుతుండెను. ఇప్పుడు ఖైబర్ లోని ఇతర కోటలను జయించుటను ప్రస్తావింతును.

ఈ రెండవ కోట సాబ్ బిన్ మొఆజ్ అనబడుతుంది. ఖైబర్ లోని ఇతర కోటలన్నిటికంటే ఎక్కువ ఈ కోటలోనే ఆహారము, పశువులు మరియు ఇతర సామాగ్రి ఉండెను. ఈ కోటలోనే 500 మంది యుద్ధ సైనికులు నివాసముండేవారు. ముస్లింలు ఈ కోటను చుట్టుముట్టి దానిని కొనసాగించారు. కానీ విజయం లభించలేదు. అనుచరులు (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరై ఆకలి పీడుస్తుందని వేడు కొనిరి. బదులుగా పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లని రి. అల్లాహ్ తాలా ప్రమాణముగా మీకు బలము చేకూర్చుటకు ఇచ్చేందుకు నా వద్ద కూడా ఏమియును లేదు. మరల వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రార్థన చేసిరి. ఓ అల్లాహ్! ఆహారము మరియు కొవ్వు ఉన్నటువంటి ప్రజలను జయించుటకు మమ్ములను అనుగ్రహించుము. అనంతరం కొందరు అనుచరులు (రజి) మరియు యూదుల మధ్య ఒంటరి పోరాటము కొనసాగెను. వారిలోని ఒక అనుచరుడు (రజి) ఒక యూదుని తలను తీవ్రంగా గాయపరిచి జాతి గర్వము గురించి నినాదించెను. అప్పుడు అనుచరులు (రజి) ఇట్లానిరి. ఇతని ధర్మ యుద్ధం వ్యర్థమైనది. అనగా జాతిని నినాదించి ఇతడు గర్వమును వ్యక్తపరచెను అనగా తన గొప్పతనమును ప్రస్తావించెను. ఈ విషయం సమంజసమైనది కాదు. ఈ విషయం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు తెలిసినప్పుడు వారిట్లనిరి. ఇందులో తప్పేమీ లేదు అతనికి ప్రతిఫలము లభించును ఇంకా అతను ప్రశంసించబడును. ఇలాంటి సందర్భములో ఈ విధంగా మాట్లాడుటలో ఎలాంటి తప్పిదము లేదు.

మహమ్మద్ బిన్ మస్లమ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలహి వసల్లం చూడగా వారు బాణాలు విసురుతుండరి. వారు విసిరిన ఒక్క బాణం కూడా గురి తప్పలేదు. అప్పుడు వారు నన్ను చూసి చిరునవ్వు నవ్విరి. హజ్రత్ హబ్బాబ్ బిన్ ముజ్జిర్ (రజి) తమ సహచర యువకులను తీసుకుని కోటలోనికి ప్రవేశించి భీకర యుద్ధం చేసిరి. చివరికి దానిని జయించి మొత్తం ఆహార ధాన్యాలను వశపరచుకొనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంతో ఒక ప్రకటన కర్త ఇట్లు ప్రకటించెను. మీరు భుజించండి మీ పశువులకు కూడా తినిపించండి కానీ ఏదైనా తమ వెంట తీసుకెళ్లకూడదు.

దీని తర్వాత మూడవ కోట అనగా జుబేర్ కోట ప్రస్తావన వస్తుంది. యూదులు సఅబ్ మరియు నాయిమ్ కోటల నుండి జుబేర్ కోటల వైపు పారిపోతున్నప్పుడు మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారి ని చుట్టు ముట్టిరి. ఈ కోట పర్వత శిఖరమున ఉండెను. వారు సల్లల్లాహు అలైహి వ సల్లం మూడు రోజుల వరకు ఈ కోటను చుట్టుముట్టి కొనసాగించరి కానీ సఫలం లభించలేదు. ఒక యూదుడు హాజరై ప్రాణ రక్షణ కల్పించు షరతుతో ఇట్లు వేడుకొనెను. ఇలా మీరు ఒక నెల రోజుల వరకు వారిని చుట్టుముట్టి ఉన్నను వారికి ఎలాంటి ఇబ్బంది కలుగదు. వారి భూముల క్రింద గుహలు ఉన్నాయి రాత్రిపూట వారు బయటకి వచ్చి నీళ్లు తీసుకొని తమ తమ కోటలకు తిరిగి పోతుంటారు. మీరు వాళ్ళ నీటి దారిని మూసివేసినచో వారు ఆయుధాలు వడవేసి తమను తాము అర్పిస్తారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి నీతి దారిని మూసివేసిరి అప్పుడు వారు తట్టుకోలేక బయటకి వచ్చి భీకర యుద్ధము కొనసాగించిరి. ఆరోజు ముస్లింలలో నుండి కొందరు అమరులైనారు మరియు పదిమంది యూదులు హతమైరి. ఇలా వారు సల్లల్లాహు అలైహి వసల్లం విజయం సాధించిరి. అనంతరం మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం షిఖ్ అనే కోట వైపు బయలుదేరిరి.

ఇచట యూదుల నాయకుడు సలాం బిన్ ముస్తహ్కామ్ హతమైన ప్రస్తావన కూడా లభిస్తుంది. చరిత్రలో ఇట్లు వ్రాసి ఉన్నది ఇతడు అప్పుడు అనారోగ్యముతో ఉన్నందున యుద్ధంలో పాల్గొనలేక పోతుండెను. అతడు మరో ప్రాంతానికి పారిపోవాలని అతని సహచరులు అతనికి సలహా ఇచ్చిరి కానీ అతడు అంగీకరించలేదు. అనంతరం అతడు ముస్లింల చేతిలో హతమైపోయెను. హుజూరి అన్వర్ హిట్లర్ అతను అనారోగ్యముతో ఉన్న విషయము నిజమే అయినను ఆచరణ రూపంలో అతను యుద్ధంలో పాల్గొనగా పోయినను అతనిని హత్య చేయుట సమంజసమైన విషయమే ఎందుకనగా అతడు యుద్ధము కొరకు తన సైన్యమును సిద్ధము చేసెను వారిని పర్యవేక్షిస్తున్నాడు కూడా కావచ్చును. ఇంతలోనే ఈ యుద్ధ వాతావరణంలో ఎవరో ఒక అనుచరుడు (రజి) అతనిని హత్య కూడ చేసెను. సైన్యాధ్యక్షునికి చాలా ప్రాముఖ్యత ఉంటుంది అతడు హతమైనప్పుడు సైన్యము ధైర్యము కోల్పోతుంది. కావున అతనిని హత్య చేయుట గురించి విమర్శించుట తగదు.

షిఖ్ లో రెండు కోటలు ఉండెను. మొట్టమొదట వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఉభయ్ కోట వైపు దృష్టి సారించిరి. ఒక పర్వతముపై నిలబడి వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆ కోట ప్రజలతో యుద్ధము చేసిరి. మొదట్లో ఒంటరి పోరాటము జరిగెను. హజ్రత్ హబ్బాబ్ ముస్జిర్ (రజి) జహష్ ప్రజలలోని ఒక వ్యక్తి మరియు హజ్రత్ అబూ దుజనా (రజి) ముస్లింల లో నుండి ఒంటరి పోరాటంలో పాల్గొనిరి. ఒంటరి పోరాటంలో ముస్లింలకు విజయం లభించినందున యూదులు ఒంటరి పోరాటం నుండి తప్పుకొనిరి. కావున ముస్లింలు ముందుకు వెళ్లి కోటలపై దాడి చేసిరి. బదులుగా యూదులు ముస్లిములపై తీవ్రంగా బాణాలు విసిరారు. యూదులు ఎత్తున ఉన్నటువంటి బురుజుల పైనుండి ముస్లింలపై బాణములు విసురుతుండిరి. కావున ఈ దాడి లే ముస్లింలకు నష్టము వాటిల్లెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గుడారము వేసుకుని ఉన్న చోటనే యూదులు అధికంగా దాడులు చేస్తుండరని తెలుస్తుంది. అనుచరులతో కలిసి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నప్పుడే ఒక బాణం వచ్చి వారి దుస్తులకు తగిలెను. ఆ బాణం తగిలినందున వారు గాయాల పాలైనారని ఒక కథనములో గలదు. కావున ఒక పిడికిలిలో కంకర రాళ్లు తీసుకొని వారిపై విసిరి వేసిరి. దీనితో వారి కోట కంపించడం మొదలు పెట్టెను. అప్పుడే యూదులను ముస్లింలు భంధించిరి.

దీని తర్వాత మరో మూడు కోటలను ముస్లింలు చుట్టుముట్టిన అనంతరం వాటి పై విజయం సాధించిరి. ఈ కోటలలో ఖమూస్ అనే కోట చాలా గట్టిగా ఉండెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పదునాలుగు రోజుల వరకు

వాటిని చుట్టుముట్టి ఉండిరి. అనంతరం యూదులపై మంజనీక్ గురి పెట్టాలని అనగా యూదులపై తోపుతో రాళ్లు విసిరి వేయాలని వారు సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించిరి. ఈ విధంగా తాము అంతమైపోతామని యూదులకు నమ్మకము కలిగినప్పుడు వారు మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తో శాంతి ఒప్పందానికి రావాలని ప్రతిపాదించిరి. యూదులు ఈ విధంగా ప్రతిపాదించినప్పుడు యూదులు ఆయుధాలు బదిలీ వేయాలనే నిబంధనతో ముస్లింలు ఒక శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకొనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఒప్పందంలో యూదుల పట్ల చాలా మృతువుగా వ్యవహరించిరి. సహి బుఖారి లోని ఒక కథనం ప్రకారం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యూదులకు ఖైబర్ అప్పగించి ఇట్లనిరి. మీరు ఇక్కడ పని చేయండి, పంటలు పండించుకోండి. ఇక్కడ పండిన పంటలు సగం మీకు సగం ముస్లింలకు చెల్లించవలెను. ఖైబర్ యుద్ధంలో మొత్తం మీద 17 మంది అనుచరులు (రజి) అమరులైనారు.

చరిత్ర మరియు జీవిత చరిత్ర పుస్తకాలలో ఇట్లు వ్రాసి ఉన్నది ఖైబర్ లో విజయం సాధించినప్పుడు ముస్లింలు మరియు యూదుల మధ్య ఒప్పందం కుదిరిన తర్వాత ప్రజలు కణాన మరియు అతని సోదరుడు రబీని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షంలో ప్రవేశపెట్టిరి. కనానా మొత్తం ఖైబర్ కు నాయకుడిగా ఉండెను మరియు సఫియా భర్త కూడా. రఫీ అతని చిన్నాన వరుస సోదరుడు. యూదుల తెగ బనూ నజీర్ నాయకుడైన హైయ్యర్ బిన్ అక్తబ్ నగల నిధి కనానా వద్ద ఉండెను. అందులో బంగారం వెండి నగలు మొదలగు నవి ఉండెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిద్దరితో ఆ నగల గురించి నిరాకరించిరి కానీ వారిద్దరికద్దరు నిరాకరించిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీరిద్దరూ దాని గురించి నాతో దాచిపెట్టినట్లు తర్వాత నాకు తెలిసినచో అల్లాహ్ అతని ప్రవక్త పై మీ గురించి ఎలాంటి బాధ్యత ఉండదు. చరిత్ర, జీవిత చరిత్ర పుస్తకాల ప్రకారం అనంతరం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరునికి కొన్ని గుర్తులు చెప్పి పంపించారు. ఆ అనుచరుడు ఆ నిధులను తీసుకొని వచ్చెను.  వాటి విలువ పదివేల దినార్లుగా అంచనా వేయబడెను అనంతరం కనానా మరియు రజీ ఇద్దరు హత్య చేయబడింది. కొన్ని కథనాలలో చకముక రాళ్ల నిప్పుతో కణానా శిక్షించబడననే ప్రస్తావన కూడ గలదు.

ఈ సంఘటన గురించి విభిన్న కథనాలను ప్రస్తావించిన తర్వాత మొత్తం సంఘటనను విశ్లేషిస్తూ హుజూర్ అన్వర్ ఈ సంఘటనను వాస్తవ విరుద్ధమైనదని  మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కరుణకు వ్యతిరేకమని తెలిపిరి. ఇట్లనిరి. ఇక్కడ కూడా విమర్శకులు ఇస్లాం మరియు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వమును విమర్శించారు. అనగా వారి సల్లల్లాహు అలైహి వసల్లం కు ఆస్తి పాస్తులు, ధనము పై ఆశ కలిగి ఉండెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఎటువంటి హింసలకు పాల్పడే వారే అని కూడా వ్యక్తపరచుటకు ప్రయత్నించబడెను. వారి సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం తెరిచిన పుస్తకము వలె నుండెను. యుద్ధము కంటే ముందు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు హితోపదేశం చేసేవారు.  చిన్న పిల్లలను స్త్రీలను హత్య చేయకూడదు చివరికి అనవసరంగా వృక్షములను కూడా నరకకూడదు అని చెప్పేవారు. పశువులను  హింసిస్తున్నట్లు చూడలేని వ్యక్తి మానవులను ఎలా హింసించగలడు? ఇలాగే యుద్ధంలో శత్రువుల సామాగ్రి గురించి వారి సల్లల్లాహు అలైహి వ సల్లంను విమర్శించుట కూడా భావ్యము కాదు. ఖైబర్ ఎటువంటి యుద్ధమనగా ఈ యుద్ధమునకు బయలుదేరే కంటే ముందే వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రకటించిరి. ధన ధాన్యముల ఆశలో ఈ యుద్ధంలో పాల్గొనదలచిన వారు మాకు తోడుగా రాకూడదు. ఏ ప్రవక్త ఈదర్శం ఉలా ఉండెనే అటువంటి వారి గురించి ఇటువంటి కథనాలు ప్రస్తావించబడినప్పుడు వాటిని శ్రద్ధగా గమనించవలసిన అవసరం ఉన్నది.

దీని సరియైన భావమునకు ప్రయత్నించవలెను. నీతి నిజాయితీ, న్యాయమునకు పాల్పడిన వ్యక్తికి ఇటువంటి పనులను అంటగట్టుట న్యాయమేనా?

పాస్టర్ విశ్లేషకుల విమర్శలను మరియు కథనముల అంతర్గత నిదర్శనములను దృష్టి అంటుకుని హుజూరే అన్వర్ ఈ సంఘటనను వాస్తవ విరుద్ధమైన కథనాలను తప్పుడు కథనాలు హుజూర్ అన్వర్ నిరూపించినారు. అల్లామా శిబ్లీ గారు ఈ కథనమును తీవ్రమైన తప్పుడు కథనమని విశ్లేషించారు. ఇలాగే కనానా మరణశిక్షకు కారణం ఇట్లు తెలుపబడును. అతడు మహ్మూద్ బిన్ మస్లమ (రజి) ని హత్య చేసి ఉండెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంతో మహమ్మద్ బిన్ మస్లమా (రజి) తన సోదరుడైన మహ్మూద్ బిన్ మస్లమా హత్యకు శిక్షగా కనానాను హత్య చేశారు.

ప్రస్తుత కాలంలో ఒక రచయిత సయ్యద్ బారకాత్ అహ్మద్ గారు తమ రచన "మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు యూదులు హిజాజ్" లో ఇట్లు వ్రాశారు. ఇబ్నే ఇస్ హాక్ ఎలాంటి నిదర్శనము లేనిదే ఈ సంఘటనను ప్రస్తావించారు. మొదటి విషయమేమనగా అగ్నితో శిక్షించుట అనేది ఇస్లాం బోధనకు విరుద్ధం. అసలు విషయమేమనగా మొత్తం ఖైబర్ సామాగ్రిని పంచి పెట్టుటలో ఎక్కడా ఈ ఆభరణాల నిధుల ప్రస్తావన లభించదు. ఈ నిధిని బైతులు మాల్ లో జమ చేసినట్లు కూడా ఎలాంటి కథనం లభించదు.

హుజూరే అన్వర్ ఇట్లనిరి. అసలు వాస్తవం ఇట్లుండెను. ఈ సంఘటనలు ఇంకా కొనసాగుతున్నవి. ఇక్కడ ఇదే సంఘటనలలో ఒక యూదుల స్త్రీ ప్రస్తావన కూడా లభిస్తుంది. ఆమె మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు విషం తినిపించుటకు ప్రయత్నించెను. ఆమె వారి సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకంగా కుట్ర పన్నెను. కానీ అల్లాహ్ తాలా వారి సల్లల్లాహు అలైహి వసల్లం రక్షించెను. ఇది ఒక సుదీర్ఘ సంఘటన అయినందున తర్వాత ప్రస్తావించబడును. ఇన్షా అల్లాహ్.

ముగింపులో హుజూరే అన్వర్ గౌరవనీయులైన మాస్టర్ మన్సూర్ అహ్మద్ గారు కాహ్లోన్ ఆఫ్ ఆస్ట్రేలియా వల్దు గౌరవనీయులైన షరీఫ్ అహ్మద్ గారు కాహ్లోన్ సద్గుణాలను ప్రస్తావించి వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్ధన చదివింతునని ప్రకటించి వారి క్షమాపణ, స్థాయి అంతస్తుల పెరుగుదలకు ప్రార్థన చేసిరి.

الحمد لله! نحمده ونستعينه ونستغفره ونؤمن به ونتوكل عليه ونعوذ بالله من شرور أنفسنا ومن سيئات أعمالنا
من يهده الله فلا مضل له ومن يضلله فلا هادي له ونشهد أن لا إله إلا الله ونشهد أن محمدا عبده ورسوله. عباد الله رحمكم الله
إن الله يأمر بالعدل والإحسان وإيتاء ذي القربى وينهى عن الفحشاء والمنكر والبغي يعظكم لعلكم تذكرون اذكروا الله
يذكركم وادعوه يستجب لكم ولذكر الله أكبر.